[2010] 1 S.C.R. 807

# కర్నాటక రాష్ట్రము మరియు ఇతరులు

వర్సెస్

గణపతి చాయా నాయక్ మరియు ఇతరులు

(సివిల్ అప్పీల్ నెం.795-798/2010)

జనవరి 22, 2010

[న్యాయమూర్తులు శ్రీ సిర్పూర్కర్ మరియు శ్రీ డా. ముకుందకం శర్మ]

*సేవా చట్టము – క్రమబద్దీకరణ/విలీనము – దినసరి వేతన దారులు వారి నియామక తేది నుండి పది సంవత్సరముల కన్నా ఎక్కువగా నిరంతర సేవలో ఉన్నారు – వారి సేవల క్రమబద్దీకరణ – వారి హక్కు – నిర్ణయం: నియామక నిబంధనల ప్రకారము దినసరి వేతనదారులు భర్తీ చేయబడనందున వారి నివేదన ఆమోదించతగినది కాదు – ట్రిబ్యూనల్ యొక్క తీర్పును సమర్ధిస్తూ, యజమానిని క్రమబద్దీకరణ కొరకు వారి కేసును పరిశీలించమన్న ఉన్నత న్యాయస్థానము యొక్క ఉత్తరువులు కొట్టివేయడమైనది.*

*వాదనాంశము – నూతన వాదన – సర్వోన్నత న్యాయస్థానము ఎదుట నూతన వాదనలు ఎత్తుట – అనుమతించుట గూర్చి – తీర్పు: అనుమతించతగినది కాదు.*

దినసరి వేతనదారులైన-ప్రతివాదులు తాము వారి ప్రథమ నియామకము నుండి పది సంవత్సరకాలము కన్నా ఎక్కువ కాలము నిరంతర సేవలలో వున్నారన్న ఆధారము పైన తమ సేవలను క్రమబద్దీకరించమని హక్కుగా కోరినారు. అప్పీలుదారు-ప్రభుత్వము, ప్రతివాదులు నియామక నిబంధనల ప్రకారము భర్తీ చేయబడలేదని వాదిస్తూ, 01.07.1984 కన్నా ముందు నుండి పనిచేయుచున్న వారికి మాత్రమే ఆ పథకము సంబంధించినదని, కానీ ప్రతివాదులు ఆ తేదీ తరువాత నియమింపబడినారని వాదించింది. ప్రతివాదుల యోగ్యతలను అనుసరించి, వారి యొక్క వ్యాజ్యములను పరిశీలించవలిసినదిగా అప్పీలుదారులను ట్రిబ్యూనల్ ఆదేశించింది. ఉన్నత న్యాయస్థానము దానిని సమర్దించింది. అందువలన ఈ ప్రస్తుత అప్పీళ్ళు.

అప్పీళ్లను అనుమతిస్తూ, ఈ న్యాయస్థానము

తీర్పు: 1. ఒక తాత్కాలిక ఉద్యోగి కానీ లేక తాత్కాలిక వేతన వుద్యోగి కానీ నియామక సమయము కన్నా మించి కొనసాగింపబడినంత మాత్రమున, అతన్ని క్రమబద్ధమైన సర్విస్ నందు విలీనపరుచుటకు గాని శాశ్వత పరచుటకు గాని అర్హుడు కాదు, ఒక వేళ అతని తొలి నియామకము, సంబంధిత నిబంధనలు మరియు పద్ధతుల ప్రకారము చేయనట్లయితే, ప్రతివాదుల యొక్క మనవి క్రమబద్దీకరణకు గాని విలీనము కొరకు గాని అనుమంతించలేము. అందువలన ఉన్నత న్యాయస్థానము మరియు ట్రిబ్యూనల్ యొక్క ఉత్తర్వులు కొట్టివేయబడినవి. [పేరా 6] [811-E-F]

2. ప్రతివాదులు, ఈ న్యాయస్థానము ఎదుట వాదనలు వినే సమయము నందు తప్ప, ఏ సందర్భములోను, పారిశ్రామిక వివాదాల చట్టము, 1947 ప్రకారము, వారి యొక్క హక్కుల గురించి వాదించలేదు. ఇందు గురుంచి వారి న్యాయవాది ఒక దుర్బలమైన వాదన ప్రతిపాదించుటకు ప్రయత్నించినాడు, కానీ, ఇందు గురించిన లిఖిత కథనము కానీ అట్టి విషయము కానీ దాని గురుంచి ఏదైనా వాదన కానీ దిగువ న్యాయస్థానముల ముందు ఎత్తి పరిస్థితి యందు లేవనెత్తబడనందున, అది ఇచట లేవనెత్తుటకు అనుమతించబడలేదు. అంతేకాక, ఈ న్యాయస్థానము నందు కూడా, ప్రతివాదుల చేత అలాంటి మనవి లేవనెత్తబడలేదు. అందువలన, ఈ అప్పీళ్ళ నందు ప్రతివాదుల హక్కులు అట్టి చట్టము ప్రకారము న్యాయ పరిశీలన చేయబడలేదు. [పేరా 8] [813-H; 814-A-B]

*యూనియన్ ఆఫ్ ఇండియా & మరొకరు వర్సెస్ కార్తిక్ చంద్ర మొండల్ మరియు మరొకరు* 2010 (1) జెటి. 206; *కార్యదర్శి, కర్ణాటక రాష్ట్రం మరియు ఇతరులు వర్సెస్ ఉమాదేవి (3) మరియు ఇతరులు.* (2006) 4 ఎస్. సి. సి. 1; *అధికారిక లిక్విడేటర్ వర్సెస్ దయానంద్ మరియు ఇతరులు* (2008) 10 ఎస్. సి. సి. 1లపై ఆధారపడింది.

కేసు లా సూచన:

| | | |
|---|---|---|
| 2010(1) JT 206 | ఆధారపడబడింది | పేరా 6 |
| (2006) 4 SCC 1 | ఆధారపడబడింది | పేరా 6 |
| (2008) 10 SCC 1 | ఆధారపడబడింది | పేరా 7 |

సివిల్ అప్పీల్ అధికార పరిధి: సివిల్ అప్పీల్ నెం.795-798/2010.

బెంగళూరులో కర్నాటక న్యాయస్థానము, W.P.నెం.53790, 53804-53806/ 2003 నందు 5.1.2004 నాడు వెల్లడించిన తీర్పు మరియు ఉత్తరువుల నుండి.

వీటితో

C.A.నెం.799-805, 806-810, 811-813, 814-817 & 818/2010.

శ్రీ సంజయ్ ఆర్. హెగ్డే, శ్రీ A. రోహన్ సింగ్, శ్రీ అమిత్ కేఆర్. చావ్లా, అప్పీలుదారుల తరపున.

శ్రీ R.S. హెగ్డే (శ్రీ R.P.సింగ్ కొరకు), శ్రీ హరి శంకర్, శ్రీ సుదర్శన్ సింగ్ రావత్, శ్రీ K. శారద దేవి, శ్రీ రాజేశ్ మహళే, ప్రతివాదుల తరపున.

న్యాయస్థానము యొక్క తీర్పు న్యాయమూర్తి డా. ముకుందకం శర్మ గారిచే వెలువరించబడినది.

1. అన్నీ ప్రత్యేక అనుమతి పిటిషనులందు అనుమతి మంజూరు చేయబడింది.

2. ఈ అన్ని అప్పీళ్ళ యందు ఉదయించబడి అన్నిటికి సంబంధించిన ప్రశ్న ఏమంటే – కర్నాటక ఉన్నత న్యాయస్థానము, బెంగళూరు యొక్క ఒక ద్విసభ్య ధర్మాసనము, తన ముందు అప్పీలుదార్లచే దాఖలు చేయబడిన రిట్ దరఖాస్తులన్నింటిని కొట్టివేస్తూ, కర్నాటక పరిపాలన ధర్మాసనము, బెంగళూరు (సంక్షిప్తంగా 'KAT') అప్పీలుదార్లను ప్రతివాదుల యొక్క సర్వీస్ ను వారి యోగ్యతలపై ఆధారపడి క్రమబద్దీకరించుటకు పరిశీలించమని ఆదేశాలను జారీ చేయుటకై వెలువరించిన తీర్పును సమర్థించుట, సరియైనదేనా అని.

3. పైన తెలుపబడిన ప్రశ్నను సమాధానపరచుటకు, అవసరమైనన్ని వాస్తవాలు ఇచట బయల్పరుచబడినవి. ఈ అన్ని అప్పీళ్ళ యందు గల, ప్రతివాదులంతా దినసరి వేతనదారులుగా గాని, పూలతోట కాపలాదారులుగా గాని, వైర్లెస్ ఆపరేటర్ గా గాని లేక సహాయకుడుగా గాని పనిచేయుచునా . ఈ అప్పీళ్లందలి అందరూ ప్రతివాదులు గత పది సంవత్సరముల కన్న ఎక్కువ కాలము నుండి నిరంతరంగా పనిచేస్తున్నామన్న వాస్తవాన్ని దృష్టి యందుంచుకొని తమ సర్వీస్ లను, తమ ప్రథమ నియామకము నుండి క్రమబద్దీకరించమని కోరుతున్నారు. అప్పీలుదార్లు, వారి నివేదనను, క్రమబద్దీకరణ పథకము 01-07-1984 కన్నా ముందు నుండి పనిచేయుచున్న వారికి మాత్రమే చెందినదన్న కారణము చేత, వారి యొక్క హక్కును ఖండించినారు.

4. మరొక వైపు ప్రతివాదుల తరపున వాదిస్తున్న న్యాయవాది, కర్నాటక ఉన్నత న్యాయస్తానము యొక్క తీర్పును బలపరచినాడు.

5. మేము కక్షిదారుల తరపున అందరు న్యాయవాదుల వాదనలను విన్నాము. కక్షిదారుల తరపున హాజరైన న్యాయవాదుల వాదనలలో, మేము ముద్రిత సమాచారములో గల దస్త్రములన్నియు పరిశీలించినాము. అప్పీలుదారుల న్యాయవాది, ప్రతివాదులు తమ యొక్క కృమబద్ధీకరణ కోరుచున్న హక్కును స్టాపించుటలో విఫలులైనప్పటికి కూడా, ఉన్నత న్యాయస్థానము మరియు KAT వారి యొక్క హక్కు అనుమతించుట యందు తప్పిదము చేసిందని నివేదించినారు. ప్రతివాదులు నియామక నిబంధనల ప్రకారము వారు భర్తీ చేయబడలేదని మరియు వారు 01.07.1984 తదుపరి భర్తీ చేయబడినారని, కానీ అది అట్టి పథకముపై చూపిన తేదీ కన్నా ముందు నుండి పని చేయుచున్న వారికి మాత్రమే సంబంధించినదని, అందువలన ప్రతివాదులు తమ యొక్క క్రమబద్ధీకరణ కోరుతున్న హక్కు చెల్లదని నివేదించినాడు. అప్పీలుదారుల న్యాయవాది ఇంకా ప్రతివాదులు సరియైన పద్ధతి ద్వారా నియామకము చేయబడలేదని మరియు వారు దొడ్డి-త్రోవన ప్రభుత్వ సర్వీసు నందు ప్రవేశించారని, అందువలన వారి యొక్క క్రమబద్ధీకరణ భారత రాజ్యాంగము యొక్క 14 మరియు 16 అధికరణములను ఉల్లంఘించినట్లవుతుందని మా ముందు అప్పీలుదారుల న్యాయవాది వాదించినాడు.

6. ఈ సందర్భములో మాకు ఈ న్యాయస్థానము ఇచట కల సమస్య పైన వెలువరించిన కొన్ని తీర్పులను సంప్రదించాలనుకొంటున్నాము. సివిల్ అప్పీల్ నెం.2090/2007 దేనిలోనైతే తీర్పు 15.01.2010 నాడు ప్రకటించబడినదో, అందు మాలో ఒకరికి (న్యాయమూర్తి ముకుందం శర్మ) ఇలాంటి, తాత్కాలిక పనివారల క్రమబద్ధీకరణ గూర్చిన ప్రశ్నతో వ్యవహరించే అవకాశము వచ్చింది. ఈ న్యాయస్థానము దరఖాస్తును అనుమతిస్తూ, తాత్కాలిక పనివారల క్రమబద్ధీకరణకై దాఖలు చేసిన పిటిషన్ కొట్టివేయబడింది. పై ముగింపునకు వచ్చుటకై, ఈ న్యాయస్థానము ఇటీవలి రెండు ప్రసిద్ధమైన తీర్పులపైనా విశ్వసనీయత ఉంచింది. కార్యదర్శి, కర్ణాటక రాష్ట్రం మరియు ఇతరులు వర్సెస్ ఉమాదేవి (3) మరియు ఇతరులు ((2006) 4 SCC 1 లో నివేదించిన) నందు ఈ న్యాయస్థానము, తీర్పు యొక్క పేరాగ్రాఫ్ 43 మరియు 45 నందు, ఈ విధంగా పేర్కొన్నది.

> "43. కావున ప్రజా ఉపాధి కల్పన యందు సమాన నిబంధనకు బద్ధులై వుండాలన్నది రాజ్యాంగము యొక్క ప్రాథమిక లక్షణము మరియు న్యాయశాస్త్ర నిబంధన అనునది రాజ్యాంగము యొక్క ప్రధానాంశము అయినందువల్ల న్యాయస్థానము అధికరణ 14

ఉల్లంఘించుటను సమర్ధించుతూ కానీ అధికారణము 16 తో పాటు 14 యొక్క అవసరాలకు అనుగుణంగా నడుచుకొనుటను గాని వుపేక్షించుటను సమర్ధించుతూ ఎలాంటి ఉత్తర్వులను జారీ చేయుటకు అశక్తులైవున్నవి. కాబట్టి, ప్రజా ఉపాధి పథకమునకు అనుగుణంగా, ఈ న్యాయస్థానము, న్యాయమును రూపొందించుట యందు, నియామకము అనునది సంబంధిత నియమాలకు మరియు షరతులకు, తగిన అర్హులైన వరిమాధ్య పోటి జరిగిన తరువాత మాత్రమే ఆ నియామకదారు పైన ఏదైనా హక్కును దాఖలు చేస్తుంది. ఒకవేళ అది ఒప్పంద నియామకమైతే, ఆ నియామకము, ఆ ఒప్పంద అంతిమ సమయమున అంతిమమవుతుంది; ఒకవేళ అది ఒప్పందము ప్రకారము కానీ లేక దినసరి వేతనము పైన తాత్కాలిక ప్రాతిపదికపైన చేయబడిన నియామకమైతే, అది ఆపివేయబడగానే అది అంతమైపోతుంది. అదేవిధంగా, ఒక తాత్కాలిక వుద్యోగి, అతని నియామక కాలము సమాప్తి అయిన తరువాత తనను శాశ్వతపరచమని కోరలేడు. ఒక తాత్కాలిక ఉద్యోగి కానీ లేక తాత్కాలిక వేతన వుద్యోగి కానీ నియామక సమయము కన్నా మించి కొనసాగింపబడినంత మాత్రమున, అతను క్రమబద్ధమైన సర్వీస్ నందు విలీనపరుచుటకు గాని శాశ్వత పరచుటకు గాని అర్హుడు కాదు; ఒకవేళ అతని తొలి నియామకము, సంబంధిత నిబంధనలు మరియు పద్ధతుల ప్రకారము చేయనట్లయితే, ప్రతివాదుల యొక్క ప్రార్ధన క్రమబద్దీకరణకు గాని విలీనము కొరకు గాని అనుమంతించలేము, అని స్పష్టము చేయవలసి వున్నది. న్యాయస్థానములు, తాత్కాలిక ఉద్యోగులు ఎవరి నియామక కాలము అంతము చెందిందో లేక తాత్కాలిక వుద్యోగులు తమ ఉద్యోగ స్వభావము చేత ఎలాంటి హక్కును పొందలేరో వారి వలన క్రమబద్ధమైన భర్తీని ఆపలేవు ........"

"45. తాత్కాలిక లేదా సాధారణ నియామకములను క్రమబద్దీకరించమని లేదా శాశ్వతము చేయమని ఆదేశించినప్పుడు, న్యాయస్థానములు ఆ వ్యక్తులు కొంతకాలము లేదా కొన్ని సందర్భములలో గణనీయమైనంత కాలము పనిచేసినరన్న వాస్తవము పైన ఆధారపడినారు. ఇది ఒక వ్యక్తి ఎవరైతే తాత్కాలిక, సాధారణ పని సమ్మతించినప్పుడు అతనికి ఆ పని యొక్క స్వభావము తెలియలేదని కాదు. అతను ఆ నియామకముకు పూర్తి చిత్తశుద్ధితో సమ్మతిస్తున్నాడు. అతను అప్పుడు బేరమాడే స్థితిలో ఉండలేక పోవచ్చు – కనబడినంత దూరములో – అతడు తన యొక్క జీవనాధారము కొరకు ఏదో ఒక ఉద్యోగము కొరకు వెతుకుతుంది, అతను దొరికిన దానితో సమ్మతించి వుండవచ్చు. కానీ ఆ ఒక్క దానిపై ఆధారపడి, తాత్కాలికముగా గాని సాధారణముగా గాని ఉద్యోగము పొందిన వ్యక్తులను

శాశ్వతముగా కొనసాగించమని నియామకముల కొరకు రూపొందించిన రాజ్యాంగ పథకములను త్రోసివేసి ఆదేశించుట సరియైనదికాదు. అట్లు చేయుట అనునది వేరొక విధమైన అనుమతించరాని ప్రజా నియామకములు జరుపుటను సృష్టిస్తుంది..................... ................................................................... ఈ సందర్భములో, ఆ నియామకము యొక్క స్వభావము మరియు దాని నుండి వచ్చు పర్యవసానమును పూర్తిగా తెలుసుసుకొని దానిని ఆమోదించినట్లుగా భావించాలి. వేరొక మాటలో, ఆ నియామకమును ఆమోదించునప్పుడు కూడా, సంబంధిత వ్యక్తి ఆ ఉద్యోగము యొక్క స్వభావాన్ని గురించి తెలుసుకొనినట్లే. ఈ నియామకము ఆ ఉద్యోగము చెందిన 'వాస్తవ అర్ధము' ప్రకారము జరిగినదని కాదు. అతడు తాత్కాలిక ఉద్యోగము నందు సంపాదించిన హక్కు లేదా ఆ ఉద్యోగము నందు కల ఆసక్తి, అతని గురుంచి స్థాపించబడిన పద్ధతులను వదిలి అతనిని ఆ రాష్ట్ర సర్వీసులందు క్రమబద్ధీకరించవలసినంత ప్రధాన్యమైనది కాదు. ఒక వ్యక్తి, ఆ ఉద్యోగము నందు కొంతకాలముగా పనిచేస్తున్నప్పుడు, అతను మొదట ఆ ఉద్యోగములో చేరినప్పుడు ఆ ఉద్యోగము స్వభావము తెలిసినప్పటి కూడా, అతనిని కొనసాగించకపోవుట సరియైనది కాదు, మరియు అది స్థాపించబడిన ప్రజా ఉపాధికి సంబంధించిన చట్టాలను తోసివేసినట్టుగా కాదు మరియు అది రాజ్యాంగము నందలి 14వ అధికరణము నందు తెలిపిన విధాగ సమ అవకాశముల గురుంచి గీటు రాయి మీద పరీక్షించినప్పుడు అది విఫలమౌతుంది."

7. పై తీర్పుల అనంతరము ఇదే వాదనాంశము ఈ న్యాయస్థానం యొక్క త్రిసభ్య ధర్మాసనము ముందు అఫీషియల్ లిక్విడేటర్ వర్సెస్ దయానంద్ మరియు ఇతరులు ((2008) 10 SCC 1 లో నివేదించబడింది), నందు పరిగణలోనికి వచ్చి నప్పుడు, అందలి పెరాగ్రాపులు 68 మరియు 116 నందు ఈ దిగువ విధంగా గమనించింది.

"68. పైన చూపబడిన తీర్పులు మరియు ఉత్తర్వులు రాజకీయ మరియు అధికార యంత్రాంగము యొక్క పెరుగుదలకు ప్రోత్సహించి 14 మరియు 16 అధికరణములు మరియు ఉపాధి కల్పనా కేంద్రములు (తప్పని సరిగా ఖాళీలను ప్రకటించాలన్న) చట్టము, 1959 వుల్లంఘించి అనైకతకతో పెరుగుదలకు తోడ్పడి అది పదహారవ మరియు పదిహేడవ శతాబ్దములందు అమెరికా సంయుక్త రాష్ట్రములలో పటిష్టమైన పునాది వేయుటకు తోడ్పడింది. అనైతిక పద్ధతుల ద్వారా వేలకొద్ది మంది వ్యక్తులు దేశము నిండా నియామకము పొందినారు/పనిలో చేర్చుకోబడినారు. అర్హులైనవారి యొక్క యోగ్యతను మరియు వారి హక్కులను అనగదొక్కి ఎవరైతే ఉపాధి కల్పనా కేంద్రములందు నమోదు చేసుకొనబడినరో

వారిని పైన మరియు క్రింద అధికార వర్గాలను ప్రభావితము చేసి వారిని అనగదొక్కి ప్రభుత్య ఉద్యోగములను పొందినారు. దేశమంతటా, వివిధ ప్రాంతములందు అతిపెద్ద చట్ట విరుద్దమైన ఉద్యోగ బజారుకు తెరతీసి మొత్తము సంప్రదాయాన్ని అదుపులేని లంచగొండి తనముతో పీడించింది."

"116. మా అభిప్రాయము నందు న్యాయస్థానముచే జారీచేయబడే ఏ ఉత్తరువు ఐనా – అందరూ కంపెనీల నుండి చెల్లింపబడిన ఉద్యోగుల విలీనము ప్రజా అభిష్టాల ప్రయోజనాలపై ఒకటికన్నా ఎక్కువ దారులలో హానికరమౌతుంది. మొదటిగా, అది ప్రభుత్వము నందు ప్రత్యక్ష పద్దతిలో చేయబడే నియామక విధానాన్ని మానుకొనుటకు ప్రభత్వముపై ఒత్తిడి తెచ్చి వివిధ సర్వీసుల యందు ప్రత్యక్ష నియామకములను తగ్గిస్తుంది. ద్వితీయంగా, ప్రత్యక్ష నియామకము ద్వారా వివిధ శాఖలలోని శ్రేణులలో నియమించుటకు తోడ్పడి చట్టబద్దమైన నియమాలను వాస్తవంగా తీసి వేస్తుంది.

8. పైన పేర్కొనబడిన పరిష్కరింపబడిన చట్ట పరిస్థితి దృష్ట్యా, ఏదైతే చాలా తీర్పులందు, మేము ప్రతివాదుల యొక్క క్రమబద్దీకరణమునకు కానీ విలీనమునకు కానీ సమర్థించలేమని మా అభిప్రాయము. కావున, మేము అప్పీళ్లను అనుమతించి ఉన్నత న్యాయస్థానము మరియు KAT యొక్క ఆదేశములను కూడా కొట్టివేస్తున్నాము. ప్రతివాదులు, ఈ న్యాయస్థానము ఎదుట ఆలకించు సమయము నందు తప్ప, ఏ సందర్భములోను, పారిశ్రామిక వివాదాల చట్టము, 1947 ప్రకారము, వారి యొక్క హక్కుల గురించి వాదించలేదు. ఇందు గురుంచి వారి న్యాయావాది ఒక దుర్బలమైన వాదన చేయుటకు ప్రయత్నించినాడు, కానీ, ఇందు గురుంచిన లిఖిత కథనము కానీ అట్టి విషయము కానీ దాని గురుంచి యేదైనా వాదన కానీ దిగువ న్యాయస్థానముల ముందు ఎట్టి సందర్భము యందు లేవనెత్తబడనందున, అది ఇచట లేవనెత్తుటకు అనుమతించబడలేదు. అంతేకాక, ఈ న్యాయస్థానము నందు కూడా, ప్రతివాదుల చేత అలాంటి మనవి లేవనెత్తబడలేదు. అందువలన, ఈ అప్పీళ్ళ నందు ప్రతివాదుల హక్కులు అట్టి చట్టము ప్రకారము న్యాయ పరిశీలన చేయబడలేదు. అందువలన, ప్రతివాదులకు పైన చూపబడిన చట్టము ప్రకారము, అలాంటి న్యాయమైన ఉపశమనము ఏదైనా వున్నట్లయితే తగిన న్యాయస్థానమును సంప్రదించుటకు వారికి స్వేచ్ఛను ఇస్తున్నాము.

అప్పీళ్ళు అనుమతించబడినవి.

అనువదించబడిన ఆంగ్ల పుటలు: 10

సంబంధిత తెలుగు పుటలు:10

అనువాదకుడు: BVS